క్లుప్తంగా

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



ఉప్పునుంతల: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ప్రజలు వ్యక్తిగత, పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి నవ్య సూచించారు. శుక్రవారం మండలంలోని వెల్టూరులో వైద్య సిబ్బంది కాలనీల్లో తిరుగుతూ ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. జ్వరం, అనారోగ్యానికి గురైతే నిర్లక్ష్యం చేయకుండా ఆస్పత్రికి వచ్చి వైద్యం పొందాలని చెప్పారు. ఏఎన్‌ఎంలు రమాబాయి, జ్యోతి, ఆశా కార్యకర్త పద్మ పాల్గొన్నారు.

బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం

వెల్దండ: బూత్‌స్థాయిలో పార్టీని కార్యకర్తలు బలోపేతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాంగ్యానాయక్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల అధ్యక్షుడు యాదగిరి అధ్యక్షతన సంస్థాగత సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరుగ్యారంటీలను అమలు చేయాలన్నారు. కల్వకుర్తి పర్యటనకు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి పట్టణాభివృద్ధికి ఎలాంటి నిధులు ఇవ్వలేదని విమర్శించారు. కార్యక్రమంలో శేఖర్‌రెడ్డి, శ్రీనివాసచారి, రాజేందర్‌రెడ్డి, రామస్వామి తదితరులు ఉన్నారు.

ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడి నియామకం

చారకొండ: ఎస్టీ మోర్చా నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని అగ్రహారంతండాకు చెందిన నేనావత్ రవినాయక్‌ను నియమిస్తూ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర అధ్యక్షుడు కల్యాణ్‌నాయక్ నియామకపత్రాన్ని అందజేశారు.

కార్యదర్శులకు సన్మానం

కల్వకుర్తిరూరల్: మండలంలోని తాండ్ర పంచాయతీ కార్యదర్శిగా పనిచేసి బదిలీపై వెళ్తున్న మల్లేష్‌యాదవ్, కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కార్యదర్శి సాయిలీలకు శుక్రవారం పంచాయతీ ఆవరణలో సన్మానం చేశారు. కార్మికులు, ఆశావర్కర్‌లు, సిబ్బంది, ఏఈఓ జమీల పాల్గొన్నారు.

అమ్రాబాద్ ఎస్‌ఐగా రమేష్

అమ్రాబాద్: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐగా రమేష్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా అమ్రాబాద్ అటవీశాఖ రేంజ్ అధికారిగా వీరేశం బాధ్యతలు తీసుకున్నారు. వీరేశం లింగాల రేంజ్ అధికారిగా పనిచేసి బదిలీపై ఇక్కడకు వచ్చారు.

వృత్తిధర్మాన్ని నిర్వర్తించిన వారికి గుర్తింపు

వెల్దండ: ఉపాధ్యాయులు తమ వృత్తిధర్మాన్ని నిర్వర్తించిన వారికి సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని జిల్లా విద్యాధికారి గోవిందరాజులు పేర్కొన్నారు. శుక్రవారం మండల ఎమ్మార్సీ పాఠశాలల్లో హెచ్‌ఎంగా విధులు నిర్వహించిన జైపాల్‌రెడ్డి పదవీ విరమణ పొందారు. ఈ కార్యక్రమానికి డీఈఓ హాజరై పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

కొల్లాపూర్ ఫారెస్ట్ రేంజర్‌గా చంద్రశేఖర్

కొల్లాపూర్: కొల్లాపూర్ ఫారెస్ట్ రేంజర్ శరత్‌చంద్రారెడ్డి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కే.చంద్రశేఖర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కొత్తగా వచ్చిన రేంజర్‌ను అటవీశాఖ సిబ్బంది పూలమాలలతో సత్కరించారు. అటవీ సంరక్షణ కోసం తనవంతు కృషిచేస్తానని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో అటవీ అధికారుల సంఘం జోనల్ సెక్రటరీ ముజీబ్‌ఘోరీ, సిబ్బంది ఉన్నారు.

కొనసాగుతున్న ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ



తాడూరు: ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ఆరు గ్యారంటీలకుగాను గతంలో దరఖాస్తు చేసుకున్న వారి ఆన్‌లైన్ ప్రక్రియ కొనసాగుతుంది. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో కంప్యూటర్ ఆపరేటర్లతో దరఖాస్తుదారుల సందడి మళ్లీ కనిపించింది. దరఖాస్తుదారులు కొంత మంది స్థానికంగా లేకపోవడం వల్ల కొన్ని రోజులు సైట్ సక్రమంగా రాకపోవడం వల్ల జాప్యం జరిగిందని అందులో బాగంగా ఆన్‌లైన్ చేసుకునే లబ్ధిదారుల సంఖ్య బాగా పెరిగిందని ఎంపీఓ బ్రహ్మచారి తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా వచ్చిన వారందరికి పంచాయతీ ఆపరేటర్‌ల ద్వారా నమోదు చేయిస్తున్నట్లు తెలిపారు.

స్వచ్ఛత, పచ్చదనంపై దృష్టి



పెంట్లవెల్లిలో మాట్లాడుతున్న మత్స్యశాఖ ఏడీ రెహమాన్



చారకొండలో మట్లాడుతున్న అధికారులు

నాగర్‌కర్నూల్‌రూరల్: గ్రామాలలో కార్యదర్శులు, అధికారులు పరిశుభ్రత, పచ్చదనాన్ని నెలకొల్పేందుకు కృషి చేయాలని ఎంపీడీఓ కోటేశ్వర్ అధికారులకు సూచించారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చడానికి 5 నుంచి 9వ తేదీ వరకు స్వచ్ఛదనం, పచ్చదన కార్యక్రమాన్ని కొనసాగించాలని సూచించారు. గ్రామాలలో మొక్కల పెంపకం, సహజ స్థాయిలో చేపట్టాలని ప్రచార వ్యవధిలో చొరవ చూపాలని వివరించారు. ఇందుకు గ్రామాలలోని పౌరుల సహకారం, నాయకుల సహకారం తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్, డీటీ సుదర్శన్‌రెడ్డి, నర్మద, రాజేశ్వరి పాల్గొన్నారు.

చారకొండ: గ్రామాల్లో పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలని మండల ప్రత్యేక అధికారి రఘునాథ్‌రావు అన్నారు. మండలంలోని మర్రిపల్లిలో ఎమ్మార్సీ కార్యాలయంలో స్వచ్ఛదనం, పచ్చదనంపై మండల, గ్రామ స్థాయి అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులకు నైపుణ్య పోటీలు, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ ప్రమీల, ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్, ఎంపీఓ వెంకటేష్, కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జిల్లా మత్స్యశాఖ ఏడీ రెహమాన్ శుక్రవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. గ్రామాలలో సర్పంచ్ పాలన వచ్చేవరకు ప్రతి ఒక్కరు ప్రజాసమస్యలపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ దేవేందర్, దామోదర్, ఎంఆర్‌ఓ ప్రభాకర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

వెల్దండ: మండలంలోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి ఖాజా నిజాంఅలీ సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ ప్రత్యేక అధికారుల, కార్యదర్శులకు అవగాహన కల్పించారు. అంటువ్యాధుల నివారణ తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి, ఎంపీఓ లక్ష్మణ్, సిబ్బంది ఉన్నారు.



వెల్దండలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి ఖాజా నిజాం అలీ

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్



కోడేరు పోలీస్‌స్టేషన్‌లో బీఆర్‌ఎస్ నాయకులు

తాడూరు: పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ హైదరాబాద్ ఇందిరాపార్క్‌లో తలపెట్టిన ధర్నాకు వెళ్లేందుకు సిద్ధమైన మాజీ సర్పంచ్‌లను శుక్రవారం పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్ ఆవరణలో ఉంచారు. ముందస్తు చర్యల్లో భాగంగా వారిని అరెస్ట్ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కోడేరు: మండలంలోని బీఆర్‌ఎస్ మాజీ సర్పంచ్‌లు, నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. నర్సాయిపల్లి మాజీ సర్పంచ్ సత్యం మాట్లాడుతూ పంచాయతీల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కురుమయ్య, శ్రీశైలం బాలనాగయ్య తదితరులు ఉన్నారు.

వెల్దండ: మండలంలోని మాజీ సర్పంచ్‌లను శుక్రవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించి సమస్యను తీర్చాలని మాజీ సర్పంచ్‌లు కోరారు.

ఊర్కొండ: మండలంలోని మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో కొమ్ము రాజయ్య, సుదర్శన్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

పింగలి వెంకయ్యకు ఘన నివాళి

నాగర్‌కర్నూల్‌రూరల్: బిజినేపల్లి మండలంలోని గంగారం ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ జెండా రూపకర్త పింగలి వెంకయ్య జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా వాగ్గేయకారుడు రాజరాంప్రకాష్, శ్రీధర్ మాట్లాడుతూ 1916లో దేశానికి జాతీయ పతాకం అనే గ్రంథాన్ని రచించి మువ్వన్నెల జెండా రూపాన్ని తయారు చేసి ఇచ్చారని తెలిపారు. పింగలి వెంకయ్య తెలుగువాడు కావడం గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రత్నశేఖర్, రాజప్ప, మహమూద్, ఊర్మిల తదితరులు పాల్గొన్నారు.



నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

మెనూ ప్రకారం భోజనం అందించాలి



వెల్దండలో విద్యార్థులతో మాట్లాడుతున్న పీడీఎస్‌యూ నాయకులు

వెల్దండ: మోడల్ హైస్కూల్‌లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని పీడీఎస్‌యూ నాయకుడు సంతోష్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని మోడల్ హైస్కూల్ వసతి గృహాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం, కూరగాయలు అందించాలన్నారు. వసతి గృహంలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. విద్యార్థులకు తాగునీరు సమస్య లేకుండా చూడాలన్నారు. నాయకులు రాహుల్, మధు, వినోద్, నాగరాజు, అర్జున్, నితిన్ తదితరులు ఉన్నారు.

మధ్యాహ్నం భోజనం నాణ్యత పాటించాలి

కోడేరు: మండల కేంద్రంలో ఉన్న మోడల్ స్కూల్, హాస్టల్‌లో నాణ్యత గల భోజనం అందించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కార్తిక్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో బాలికల హాస్టల్‌ను పరిశీలించారు. వారు మాట్లాడుతూ మోడల్‌స్కూల్‌లో మధ్యాహ్న బోజనం నాణ్యత లేకపోవడంతో విద్యార్థులు పస్తులు ఉంటున్నారన్నారు. ఉడికి ఉడకని అన్నం, గుడ్లు, కూరలు చేస్తున్నారని ఆరోపించారు. కళాశాల హాస్టల్‌లో భోజనం నాణ్యత లేకుండా ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలను పరిష్కారించాలని వినతిపత్రాన్ని తహసీల్దార్ విజయ్‌కుమార్‌కు అందజేశారు.

సీఎం సభకు తరలిన ఉపాధ్యాయులు



హైదరాబాద్‌కు తరలుతున్న ఉపాధ్యాయులు

కల్వకుర్తిరూరల్: ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించిన సందర్భంగా రెవెన్యూ డివిజన్ పరిధిలోని 150 మంది శుక్రవారం ముఖ్యమంత్రి అభినందన సభకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ దశాబ్ద కాలంగా బదిలీలు, పదోన్నతుల కోసం ఎన్నో పోరాటాలు చేశామన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి పదోన్నతులు కల్పించి బదిలీలు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు.

రైతు రుణమాఫీ అమలు పరిశీలన



రుణమాఫీ వివరాలు తెలుసుకుంటున్న మండల వ్యవసాయ అధికారి నీతి

నాగర్‌కర్నూల్‌రూరల్: ప్రభుత్వం రైతులకు అందించిన మొదటి, రెండో విడత రుణమాఫీ పంపిణీ విషయమై శుక్రవారం బిజినేపల్లి మండల వ్యవసాయ అధికారులు పాలెం యూనియన్ బ్యాంకును సందర్శించి పరిశీలించారు. రైతులను, బ్యాంకు అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని క్రిమిసంహార దుకాణాలను తనిఖీ చేసి నాణ్యతను పరిశీలించారు. ఆ మందులను ల్యాబ్‌కు పంపించి వాటి నాణ్యతను తెలుసుకోనున్నట్లు వ్యవసాయ అధికారి నీతి తెలిపారు.

ఎస్సీ వర్గీకరణపై సంబరాలు



కొల్లాపూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

ఉప్పునుంతల: ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు చట్ట బద్ధత కల్పిస్తూ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన సందర్భంగా శుక్రవారం మండలంలోని రాయిచెడ్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోదీ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.

మన్ననూర్: మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగా సుప్రీంకోర్టు అమలు చేసిన ఎస్సీ వర్గీకరణ న్యాయమైనదేనని గురూజీ సంత్ స్వామి పొన్నాల గౌరీ శంకర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. మన్ననూర్‌లోని అంబేద్కర్ కూడలిలో విగ్రహానికి పూలమాలలు వేసిన దండోర నాయకులు న్యాయం గెలిచిందని నినాదాలు చేశారు.

ఎస్టీలలో ఏబీసీడీ వర్గీకరణ అమలు చేయాలి

గిరిజన తెగలను (ఎస్టీ) తక్షణమే ఏబీసీడీలుగా వర్గీకరణ అమలు చేయాలని గిరిజన చెంచు సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు దాసరి నాగయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రధాన రహదారిపై డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేశారు.

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో యేసయ్య, రాంప్రసాద్, వెంకటయ్య, కృష్ణ, రవికుమార్ పాల్గొన్నారు.

కోడేరు: మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్‌లో ఆది సోమనాథ్, జగన్‌మోహన్‌రెడ్డి, జగదీశ్వరావు తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

వెల్దండ: మండల కేంద్రంలో మాదిగ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో జనార్దన్, పుష్పగిరి, శ్రీను, కిరణ్, సత్యం, శివప్రసాద్, తదితరులు ఉన్నారు.

కల్వకుర్తిరూరల్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ, మందకృష్ణ మాదిగ చిత్రపటానికి శుక్రవారం పట్టణంలోని మహబూబ్‌నగర్ చౌరస్తాలో, మార్చల లో బీజేపీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు.



వెల్దండలో..



పెద్దకొత్తపల్లిలో..



ఉప్పునుంతలలో పాలాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కొల్లాపూర్: ఎస్సీ వర్గీకరణను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడాన్ని స్వాగతిస్తూ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. పట్టణంలో వారు ర్యాలీ చేపట్టారు. ఎన్టీఆర్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

ఊర్కొండ: మండల కేంద్రంలో రహదారిపై మందకృష్ణ మాదిగ చిత్రపటానికి స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

లింగాల: పాఠశాల నిర్వహణ, విద్యార్థుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీడీఓ ఆంజనేయులు హెచ్చరించారు. మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను శుక్రవారం ఎంపీడీఓ ఆకస్మిక తనిఖీ చేశారు. అల్పాహారం తిన్న పలువురు విద్యార్థినులు అస్వస్థతకు గురైనట్లు తెలుసుకున్న ఎంపీడీఓ పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అస్వస్థతకు గురైన వారితో మాట్లాడారు. వంట గదిని, అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. వాటర్‌ట్యాంక్ వద్ద బురద పేరుకుపోయి అపరిశుభ్రంగా ఉండడం గమనించి ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు పడుకునే గదులు అపరిశుభ్రంగా ఉండడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వర్షాకాలం కావడంతో తాజా కూరగాయలు, వేడి ఆహార పదార్థాలు వండి పెట్టాలని, తరచుగా వైద్య పరీక్షలు చేయించాలని వార్డెన్‌కు సూచించారు. ఎలాంటి నిర్లక్ష్య ధోరణి అవలంభించిన శాఖాపరమైన చర్యలు తప్పవని ఎంపీడీఓ అన్నారు. ఆయన వెంట ఎంపీఓ చంద్రశేఖర్, కార్యదర్శి చంద్రయ్య వార్డెన్ మంగమ్మ ఉన్నారు.



ఆశ్రమ పాఠశాలలో వండిన ఆహారాన్ని రుచి చూస్తున్న ఎంపీడీఓ ఆంజనేయులు

బదిలీలు సాధారణం, అందించిన సేవలు చిరకాలం



డీఎంహెచ్‌ఓ సుధాకర్‌లాల్‌ను సన్మానిస్తున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్ క్రైం: ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో బదిలీలు స్వరసాధారణమని, అందించిన సేవలే చిరకాలం నిలిచిపోతాయని కలెక్టర్ సంతోష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో బదిలీపై వెళ్లిన డీఎంహెచ్‌ఓ సుధాకర్‌లాల్‌కు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ డీఎంహెచ్‌ఓగా ఎనిమిదేళ్లుగా జిల్లాలో విశేష సేవలు అందించి వైద్య రంగంలో తనదైన ముద్ర వేశారని, వైద్యులను, సిబ్బందిని సమన్వయ పరుస్తూ, కార్యక్రమాలను విజయవంతం చేశారన్నారు. అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ మాట్లాడుతూ.. నిరంతరం ప్రజల్లో అంటూ ప్రజలకు వైద్య సేవలు అందేలా కృషి చేశారని, ఆయన అందించిన సేవలను అభినందించి ప్రశంసించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.రమాదేవి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ గౌసియా, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ వెంకట్‌దాస్, డీఐఓ రవికుమార్ పాల్గొన్నారు.

ఆర్డీఓకు న్యాయవాదుల వినతి

కల్వకుర్తిరూరల్: తెలంగాణ సివిల్‌కోర్టు చట్టం-2024 సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటరమణ ఆధ్వర్యంలో ఆర్డీఓ శ్రీనునాయక్, తహసీల్దార్ ఇబ్రహీంకు వినతిపత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ జూనియర్ సివిల్ కోర్టులను ఈ చట్టం నిర్వీర్యం చేస్తుందన్నారు. సీనియర్ సివిల్ కోర్టులో 50 లక్షల పరిధిని, జూనియర్ సివిల్ కోర్టులో 20 లక్షల పరిధిని 10 లక్షలకు తగ్గించడం వల్ల కక్షిదారులు తీవ్రంగా నష్టపోతారని చెప్పారు. కింది కోర్టులలో కేసులు తగ్గి జిల్లా కోర్టులలో కేసులు పెరుగడం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు లక్ష్మణశర్మ, వెంకటేశ్వర్‌రావు, భాస్కర్‌రెడ్డి, రాంగోపాల్, జయంత్, శ్రీకాంత్ పలువురు పాల్గొన్నారు.



ఆర్డీఓకు వినతిపత్రం అందిస్తున్న న్యాయవాదులు

కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోండి



నిరసన వ్యక్తం చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

నాగర్‌కర్నూల్‌రూరల్: లెజెండ్ కార్పొరేషన్ ఏజెన్సీ కాంట్రాక్టర్ రామకృష్ణారెడ్డిపై చర్యలు తీసుకుని, ఈఎండీ డబ్బులను నిలిపివేయాలని ఏఐటీయూసీ నాయకులు నర్సింహ, శివశంకర్ కోరారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఎం స్కీంలో లెజెండ్ ఏజెన్సీ సంస్థ ద్వారా మూడవ ఏఎన్‌ఎంలకు అన్యాయం జరుగుతున్నదని వారికి రావాల్సిన డబ్బులను వెంటనే జమ చేయాలన్నారు. ఏఎన్‌ఎంలకు ప్రతి నెల వారికి ఇస్తున్న జీతంలో రూ.1800 మినహాయించాల్సి ఉన్నప్పటికి రూ.2400 మినహాయించి కేవలం రూ.4,800 మాత్రమే ఇస్తున్నారని ఆరోపించారు. తక్షణం ఈ విషయమై పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు పద్మ, రేణుక, జ్యోతి, దేవి, సంధ్య, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటు

పెంట్లవెల్లి: మండలంలోని జటప్రోల్ ప్రభుత్వ పాఠశాలకు ఆర్‌ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులకు స్వచ్ఛమైన నీరు అందించడానికి మాజీ ఎంపీపీ గోవిందగౌడ్‌ను కోరగా ఆయన వెంటనే స్పందించి సొంత ఖర్చులతో ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేశారని తెలిపారు. శుక్రవారం మాజీ వైస్ ఎంపీపీ భీంరెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో భీంరెడ్డి, నాగిరెడ్డి, హెచ్‌ఎం శ్రీనివాసులు, బొజ్జన్న, కృష్ణయ్య, నరేష్‌యాదవ్, పెద్ద శీను పాల్గొన్నారు.



వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

తల్లిపాలతోనే బిడ్డకు ఆరోగ్యం



బిజినేపల్లిలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్ పద్మ

నాగర్‌కర్నూల్ రూరల్: అప్పుడే పుట్టిన నవజాత శిశువుకు తల్లిముర్రుపాలు ఎంతో మేలు చేస్తాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ అన్నారు. శుక్రవారం బిజినేపల్లి మండల కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. బాలింతలు, గర్భిణులు, చిన్నారులను సమావేశపరిచి తల్లిపాల వారోత్సవాల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు రవళి, తామర, టీచర్లు తిరుపతమ్మ, నాగమణి, నిర్మల, మల్లీశ్వరి, ఉశ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

లింగాల: తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని అంబట్‌పల్లి, దారారంలో ర్యాలీలు, సమావేశాలు నిర్వహించారు. అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అల్లె అనిల్‌కుమార్ తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు.

తాడూరు: మండలంలోని బలాన్‌పల్లిలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యత, చిన్నారుల ఎదుగుదల వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమంతో 5 ఏళ్లు దాటిన చిన్నారులను ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని ఉపాధ్యాయులు కోరారు.



లింగాల మండలం దారారంలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీటీచర్లు

చారకొండ: ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మండలంలోని చంద్రాయన్‌పల్లిలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భాగ్యమ్మ, ఎర్ర అక్షర, కార్యదర్శి శ్రీవని ఉన్నారు.

ఉప్పునుంతల: తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సువర్ణ సూచించారు. శుక్రవారం మండలంలోని మాధవానిపల్లి కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతపై తల్లులకు అవగాహన కల్పించారు. ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని తెలిపారు.



తాడూరులో..



ఉప్పునుంతలలో..